శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ జెండావిష్కరిస్తున్న నాయకులు

హాజీపూర్ : మండల కేంద్రంలో జెండా ఎగుర వేస్తున్న మండల అధ్యక్షుడు శ్రీనివాస్

దండేపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

నస్పూర్ నుంచి బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్ నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కోటపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మందమర్రి నుంచి జెండా ఊపి బయలు దేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

జైపూర్ : జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెబ్బెన నుంచి సభకు వెళ్తున్న మహిళా నాయకులు

గులాబీ జెండా రెపరెపలు

- ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవంబు
- పార్టీ జెండాల ఆవిష్కరణ
- ఎల్కతుర్తి సభకు పెద్ద సంఖ్యలో తరలిన నాయకులు, కార్యకర్తలు

మంచిర్యాలలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు మంచిర్యాల పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు తరలివెళ్లారు. అంతకుముందు ఎల్ఐసీ కాలనీలోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద నడిపెల్లి దివాకర్‌రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పలు వార్డుల్లో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు మాట్లాడుతూ సభ జరుగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అవాంతరాలను సృష్టించినా వాటిని దాటుకుని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేశ్, బీఆర్ఎస్ నాయకులు విజిత్‌రావు, గాదెసత్యం, అంకం నరేశ్, తోట తిరుపతి, గట్టయ్య, పెంట ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుండడంతో ప్రజలంతా బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. నస్పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు వేడుకల్లో పాల్గొని నస్పూర్‌కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజిత్‌రావు, అక్కూరి సుబ్బయ్య, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పెట్టం లక్ష్మణ్, వంగ తిరుపతి, గర్మె రామస్వామి, పానుగంటి సత్తయ్య, హైమద్, కాటం రాజు, ఆకునూరి సంపత్, కుర్మిళ్ల అన్నపూర్ణ, ముస్త్యాల శ్రీదేవి, జనార్దన్, బండారి తిరుపతి, జాడి భానుచందర్, అడ్లకొండ రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు. నస్పూర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య బస్సుల కాన్వయ్‌ను ప్రారంభించారు. 25 బస్సులు, 20 కార్లలో వరంగల్‌కు వెళ్లారు. హాజీపూర్ మండలం నుంచి దాదాపు 450 మంది సభకు బయలుదేరినట్లు మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్ తెలిపారు.దండేపల్లి మండలంలో నిర్వహించిన కార్య క్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అక్కల రవి, నాయకులు గోళ్ల రాజమల్లు, అల్లంల సంతోష్, వెంకటరమణ, భూమన్న, తదితరులు ఉన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నస్పూర్ మున్సిపాల్ చైర్మన్ మాజీ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్, పార్టీ మండల అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ఎండీ రఫీఖ్‌కాన్, గుంట జగ్గయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గరిగె రామస్వామి, నాయకులు ప్రవీణ్, సతీశ్, రాము, రాజేందర్, శేఖర్, రాజేందర్ పాల్గొన్నారు. సింగరేణిలో కేసీఆర్ కల్పించిన కారుణ్యంతోనే యువ రక్తంతో యవకార్మికులతో కళ కళలాడుతుందని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపానికి ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్‌తో కలిసి పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వరంగల్ బీఆర్ఎస్ బహిరంగ సభకు కార్ల కాన్వయ్‌ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ ప్రధన కార్యదర్శి బండి రమేష్, కేంద్ర కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆన్వేష్‌రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు లాలా, ముత్యాల రమేశ్, పోశెట్టి, పిట్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

జన్నారం మండల కేంద్రంతో పాటుగా పలు గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సులువజనార్దన్, ఫజల్‌ఖాన్, మున్వర్ అలీఖాన్, సిటిమల భరత్‌కుమార్, నర్సాగౌడ్, లెక్కల మల్లయ్య, కార్యకర్తలు తరలివెళ్లారు.

రామకృష్ణాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బాల్క సుమన్

చెన్నూర్ నియోజకవర్గం నుంచి..

చెన్నూర్ నుంచి తరలిన వారిలో మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీనివాస్, తుమ్మ రమేశ్, దోమకొండ అనిల్, వేల్పుల సుధాకర్, నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, కొండపర్తి వెంకటరాజం, నాయకులు, కార్యకర్తలున్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను క్యాతనపల్లి మున్సిపాలిటీలో నిర్వహించారు. జయశంకర్ సార్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. చెన్నూర్ నియోజకవర్గంలో తాను తీసుకువచ్చిన ఎస్డీఎఫ్, సీడీపీడీ, డీఎంఎఫ్‌టీ నిధులను కొంత మాడీఫై చేసి కొత్త పనులుగా చూపిస్తూ అభివృద్ధి చేశామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రామకృష్ణాపూర్, మందమర్రి మున్సిపాలిటీల పరిధిలో నిర్మించిన రెండు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జీలు, చెన్నూరులో సబ్ స్టేషన్ నిర్మించినట్లు చెప్పుకుంటున్నారని, 16 నెలల కాలంలో కొత్తగా నియోజకవర్గంలో ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేదన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నలభైవేల వేల ఉద్యోగాల ఊసేలేదన్నారు. సింగరేణి స్థలాలకు పెండింగ్‌లో ఉన్న పట్టాలను ఎప్పుడు ఇప్పిస్తారని ప్రశ్నించారు. రామకృష్ణాపూర్, మందమర్రిలోని ఇంటిగ్రేటేడ్ మార్కెట్ల నిర్మాణాలు నిలిపి వేశారని, గాంధారిపార్కును చేపట్టలేదన్నారు. తిలక్‌నగర్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ పార్కు పనులు నిలిపేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బాధ్యుడు డా. రాజారమేశ్, పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకుడు రామిడి కుమార్, మాజీ సర్పంచ్ జాడీ శ్రీనివాస్, ఆసాల రాజన్న, అశనవేని సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు మల్లయ్య, రేవెల్లి ఓదెలు, అనిల్, నాయకులు గడ్డం రాజు, యువత నాయకుల రామిడి లక్ష్మీకాంత్, గోనె రాజేందర్, చంద్ర కిరణ్, సది, మని, దబ్బేటి సంతోష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రజతోత్సవ సభకు క్యాతనపల్లి మున్సిపాలిటీ నుంచి సుమారు 600 వందల మంది వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, ఆసాల రాజన్న, అశనవేని సత్యనారాయణ,వేముల వెంకటేశం, నందిపేట సదానందం, మాజీ కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, అనిల్ రావు, పారిపెల్లి తిరుపతి, నాయకులు అలుగుల సత్యం, గడ్డం రాజు, దబ్బెటి సంతోష్, గోనె రాజేందర్, లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. అనంతరం వరంగల్ సభకు వెళ్లారు. వీరిలో బీఆర్ఎస్ నాయకులు వాల శ్రీనివాస్ రావ్, పెద్దపోలు సాంబాగౌడ్, ఎరినాగుల ఓదెలు, మారిశెట్టి విద్యాసాగర్, కొట్టె నారాయణ, రాళ్లబండి శ్యాం సుందర్, అక్కల మధూకర్, కడార్ల మల్లికార్జున్, గోనె మోహన్ రెడ్డి, కొట్రంగి మల్లేశ్, గోనె సత్యనారాయణ, ఆసంపల్లి సంపత్, పురెళ్ల సతీశ్, మహేశ్, కంకణాల సంపత్ రెడ్డి, పడాల శ్రీనివాస్, అస్త బాపు, షేక్ సాదిక్, కామ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.చెన్నూర్ మండలంలో బీఆర్ఎస్ జెండాలను ఎగురవేసిన అనంతరం మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, నాయకులు రత్న సమ్మి రెడ్డి, బుర్ర రాకేశ్ గౌడ్, అయిత సురేశ్ రెడ్డి, అన్నల తిరుపతి, తాటి రవీందర్ గౌడ్, నరిగే శ్రీశైలం, తుపాకుల సంతోష్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. భూపాలపల్లి జయశంకర్ జిల్లాలోని కాటారంలో భోజన సౌకర్యం కల్పించినట్లు మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తెలిపారు. మందమర్రిమున్సిపాలిటీ నుంచి సింగరేణి కార్మికులతో పాటు సుమారు వెయ్యి మంది సభకు తరలివెళ్లారు. శాంతినగర్‌లో పార్టీ నాయకులతో కలిసి సీనియర్ నాయకుడు బోరిగం సత్యనారాయణ పతాకాన్ని ఆవిష్కరించగా టీబీజీకేఎస్ కార్యాలయం ఎదుట యూనియన్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ.రాజశేఖర్, గాంధీ నగర్‌లో సీనియర్ నాయకుడు బర్ల సదానందం పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, ఎండీ అబ్బాస్, బండారు సూరిబాబు, బోరిగం వెంకటేశ్, మద్ది శంకర్, భట్టు రాజ్‌కుమార్, తోట సురేందర్, ఎండీ ముస్తఫా, సీపెల్లి సాగర్, పల్లె నర్సింగ్, కళ్లోజీ అనిల్ కుమార్, మహిళా నాయకులు, కార్యకర్తలున్నారు. జైపూర్ మండలంలో బీఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, సీనియర్ నాయకులు రిక్కుల మధూకర్‌రెడ్డి, ఆర్నె సమ్మయ్య, సురేందర్‌రెడ్డి, మేడి తిరుపతి, పెద్దపల్లి రమేశ్, బడుగు రవి, జగన్‌గౌడ్, గోదారి సాయికుమార్, దూట రాజశేఖర్, తదితరులున్నారు.

వాల్ రైటింగ్‌ను తుడిచివేత ఆగ్రహం

వరంగల్‌జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బహిరంగ సభకోసం శెట్‌పల్లిలో మాజీ జడ్పీటీసీ మేడి సునీత, బీఆర్ఎస్ నాయకులు గోడపై రాయించగా వాటిని శనివారం రాత్రి కాంగ్రెస్ నాయకులు తుడిచి వేశారు. తుడిచివేయడం పిరికి పందల చర్య అని, ప్రజల గుండెల్లో నుంచి కేసీఆర్ పేరు తుడిచివేయలేరని మాజీ జడ్పీటీసీ మేడి సునీత అన్నారు. మందమర్రి మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజారమేశ్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది తరలి వెళ్లారు. అంతకుముందు గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. భీమారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎల్కతుర్తి సభకు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్తున్న బస్సులను ప్రారంభించారు.

బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి..

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నేతృత్వంలో తాండూర్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 15 బస్సుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తమూర్తి, మాజీ ఎంపీపీలు మాసాడి శ్రీదేవి, పూసాల ప్రణయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మంగపతి సురేశ్‌బాబు, మాజీ వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, నాయకులు, దత్తాత్రేయరావు, పురుషోత్తంగౌడ్, బోనగిరి చంద్రశేఖర్, ఎలుక రాంచందర్, మద్దిబోయిన అర్జున్, పెర్క రాజన్న, గట్టు సంతోష్ కుమార్, బోడ సతీశ్, జాడి పోశం, గడ్డం మణికుమార్, క్రిస్టఫర్, దుర్గం శ్రీనివాస్, గోమాస తిరుపతి, క్రాంతి, చింటు, ఎక్బాల్, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు. అంతకుముందు తాండూర్ ఐబీలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తమూర్తి, బోయపల్లిలో మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి, కాసిపేటలో మాజీ ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, చీర్ల మొండన్న, మేకల మల్లేశ్, ఎండీ ఇబ్రహీం, పురంశెట్టి తిరుపతి, అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు మల్లేశ్, శంకర్, మల్లయ్య, నారాయణ,బాపు, తదితరులు గ్రామాల నుంచి కార్యకర్తలను వెంట తీసుకుని సభకు తరలివెళ్లారు. కాసిపేట మండలం తరలివెళ్లిన నాయకుల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, ముత్యంపల్లి మాజీ సర్పంచ్ ఆడెబాదు, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు మంజూలా సుధాకర్ రెడ్డి, సోమగూడెం భరత్ కాలనీ మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, కోమటిచేనులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామటెంకి వాసుదేవ్, పెంద్రం హన్మంతు, ఆడె శంకర్, పెంద్రం సింగ్, పేరం మల్లేశ్, ధర్మయ్య, పెంటు, శ్యాం, అగ్గి సత్తయ్య, కరీం, బన్న శ్రీనివాస్, కుమ్మరి శేఖర్, ఆంజయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు.

బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులు, మండల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, శాంతిఖని గని మాజీ పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, శాంతిఖని గని మాజీ పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ కేంద్ర కమిటీ సభ్యులు వెంకటరమణ, బడికెల రమేశ్, కలాలి నర్సయ్య, మందమర్రి ఏరియా కార్యదర్శి ఆవుల రవికిరణ్, ఏరియా దవాఖాన పిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్, మాజీ ఎంపీపీ పొట్టపల్లి సుభాష్‌రావు, మాజీ సర్పంచ్ వేముల కృష్ణమూర్తి, నాయకులు అలవేణి సంపత్, బొప్పు అర్జయ్య, తొంగల రాజేశం, సుంకరి విఘ్నేష్, బోడకుంట రాజు, అచ్చ సత్తయ్య, ఎంబడి శంకర్, అంజయ్య, తాండ్ర తిరుపతి, కుశ్నపల్లి నారాయణ, మురికుట్ల తిరుపతి, తండ్రా తిరుపతితో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కన్నెపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. అంతకుముందు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. వేమనపల్లి మండలం నుంచి సభకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో

ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది తరలివెళ్లారు. మందుగా గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. ఆసిఫాబాద్ పట్టణం నుంచి సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ కోవ అరుణ, మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు తదితరులున్నారు.

రెబ్బెన మండలంలోని 24 గ్రామాలను వరంగల్ సభకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ముందుగా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలు ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. జైనూర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్‌రావ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు , ఇంతియాజ్‌లాలా, తోడసం ధర్మారావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంతరావు , బీఆర్ఎస్ మండల మహిళా నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాంకిడి మండలం నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

సిర్పూర్ నియోజకవర్గంలో..

దహెగాం మండలంలో జెండాలను ఆవిష్కరించిన అనంతరం ఎల్కతుర్తి సభకు మండల కన్వీనర్ షాకీర్, కో కన్వీనర్ ఎల్కరి ప్రశాంత్, మహిళా కన్వీనర్ నాగుల లక్ష్మి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. కౌటాల మండలంలో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు నాగపురే బండు పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు తరలివెళ్లారు. పెంచికల్ పేట్ మండలంలో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించిన అనంతరం పార్టీ మండల కన్వీనర్ బిట్టు శ్రీనివాస్, నాయకులు తోగయ్య, నారాయణ, నగేశ్, గోపాల్, లచ్చన్న, కార్యకర్తలున్నారు. చింతలమానేపల్లి మండలంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోమాసి లహంచు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్కతుర్తి సభకు వెళ్లారు. బెజ్జూర్ మండలం నుంచి సభకు 720 మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బూస సారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాజా మొహినుద్దీన్, నాయకులు దుర్గం తిరుపతి, బాపురావ్, ఫసీఉల్లా ఖాన్, దేవయ్య, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ నుంచి సభకు తరలుతున్న నాయకులు, కార్యకర్తలు

బెజ్జూర్ : కుకుడలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కౌటాల నుంచి బస్సులో బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

వాంకిడి నుంచి బయలుదేరుతున్న నాయకులు, కార్యకర్తలు

బెల్లంపల్లి నుంచి తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

మందమర్రి రూరల్ : పొన్నారం నుంచి సభకు వెళ్తున్న మాజీ జడ్పీటీసీ వేల్పుల రవి, నాయకులు

నెన్నెల : గుండ్లసోమారంలో జెండా ఎగుర వేస్తున్న నాయకులు

వేమనపల్లి నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కన్నెపల్లి నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాండూర్ : బోయపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి, నాయకులు

చింతలమానేపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చెన్నూర్‌రూరల్ : ముత్తరావుపల్లి నుంచి సభకు వెళ్తున్న నాయకులు

అదనపు కలెక్టర్ నివాసంలో అగ్ని ప్రమాదం

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 27: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డెవిడ్ ఇంట్లో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం అదనపు కలెక్టర్ నివాసంలో బెడ్ రూమ్‌లో గల ఏసీలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటుకున్నాయి. గదిలోని వివిధ వస్తువులు కాలి పొగలు బయటికి రావడంతో ఇంటి పైన ఉన్న వారు వచ్చి చూసి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది గది తలుపులు పగలగొట్టి మంటలు ఆర్పేశారు. దాదాపు రూ.4 లక్షల వరకు నష్టం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ అధికారి ఎం కార్తీక్‌తో పాటు, ఫైర్‌మెన్‌లు కుమారస్వామి, శివకుమార్ డ్రైవర్లు నరసింగరావు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రైతుల రాస్తారోకో

జన్నారం, ఏప్రిల్ 27 : ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్‌పెల్లి గ్రామంలోని ప్రధాన రోడ్డుపై రైతులు, ఆదిలాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కుప్పలు పోసి 20 రోజులు దాటినా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయే ప్రమాదముందని, ఇకనైనా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అనర్హులకు ఇండ్లు ఇచ్చిండ్రు

- గ్రామస్తుల ఆగ్రహం..ధర్నా

బెజ్జూర్, ఏప్రిల్ 27 : మండలంలోని ఊట్సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు ఇచ్చారంటూ ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీరును నిరసిస్తూ ఆదివారం ధర్నాకు దిగారు. బడా నాయకులకు ఇండ్ల మంజూరు కేటాయిస్తూ జాబితా ప్రకటించారని ఆరోపించారు. వెంటనే అనర్హుల పేర్లు తొలగించి నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలని గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఎస్ఐ ప్రవీణ్ అక్కడికి చేరుకొని కార్యదర్శితో మాట్లాడారు. అర్హులకే ఇండ్లు కేటాయిస్తామని కార్యదర్శి హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

మొబైల్ షాప్ దగ్ధం

జన్నారం, ఏప్రిల్ 27 : మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన అయ్యోరు మల్లెశానికి చెందిన మొబైల్ రి